


RNI : APTEL/2015/62250

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు వార పత్రిక

సంపుటి: 11 సంచిక : 39 గుంటూరు ఆదివారం 26-09-2026 పేజీలు : 4 వెల : 2/-



PRGI: APTEL/25/A2478

క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను!

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇచ్ఛార్జీలు
- నియోజక వర్గ ఇచ్ఛార్జీలు కావలెను.

సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు 98497 07349


# ఉత్పాదకతకు దూరమవుతున్న యువత



## యువశక్తికి ఉపాధి అవకాశాలే కీలకం

న్యూఢిల్లీ: దేశానికి యువశక్తి అతిపెద్ద ఆర్థిక బలం. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ అందించి సద్వినియోగం చేసుకుంటే దేశ ఆర్థిక ప్రగతికి అది గొప్ప అవకాశంగా మారుతుంది. అయితే చదువులో కొనసాగక, ఉద్యోగంలో చేరక, ఎలాంటి వృత్తి శిక్షణ పొందకుండా ఉన్న యువత సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి యువతకు సరైన దిశానిర్దేశం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు అందకపోతే దేశానికి లభించిన యువ జనాభా బలం భారంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### భారీగా నిధులు.. పరిమిత ఫలితాలు

యువతకు నైపుణ్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా భారీగా నిధులు వెచ్చిస్తున్నాయి. వృత్తి శిక్షణ, పారిశ్రామిక శిక్షణ, అప్రెంటిస్‌షిప్, స్వయం ఉపాధి వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. వేలాది మంది శిక్షణ పొందుతున్నారు. అయితే శిక్షణ పూర్తిచేసిన ప్రతి ఒక్కరికీ స్థిరమైన ఉపాధి లభిస్తుందా? అనే ప్రశ్నకు మాత్రం స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. శిక్షణ తీసుకున్న వారి సంఖ్య, ఇచ్చిన ధ్రువపత్రాల సంఖ్యకే ప్రాధాన్యం ఇస్తే అసలు ప్రయోజనం నెరవేరదని నిపుణులు చెబుతున్నారు. శిక్షణ తర్వాత ఉద్యోగం లభించిందా? ఉద్యోగంలో కొనసాగుతున్నారా? ఎంత వేతనం పొందుతున్నారు? వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ధ్రువపత్రాలతోనే ఉపాధి రాదు

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర ఆధారిత తయారీ, పునరుత్పాదక ఇంధనం, సమాచార సాంకేతిక రంగం, సేవా రంగాల్లో కొత్త నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ పాత తరహా శిక్షణకే పరిమితమవుతున్న పరిస్థితి ఉంది. ఫలితంగా చేతిలో ధ్రువపత్రం ఉన్నా పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలు లేక యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు.

### స్థానిక అవసరాలకే ప్రాధాన్యం

దేశవ్యాప్తంగా ఒకే విధమైన శిక్షణా విధానాన్ని అమలు చేయడం కంటే ఆయా ప్రాంతాల అవసరాలను గుర్తించి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒక ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమ లకు కార్మికులు అవసరమైతే.. మరో ప్రాంతంలో పర్యాటకం, తయారీ, రవాణా, సేవా రంగాలకు నైపుణ్యం కలిగిన యువత అవసరం ఉండొచ్చు. స్థానిక పరిశ్రమలు, చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలతో శిక్షణను అనుసంధానం చేస్తే యువత సొంత ప్రాంతాల్లోనే ఉపాధి పొందే అవకాశం పెరుగుతుంది. వలసల సమస్య కూడా కొంతవరకు తగ్గుతుంది.

### మహిళా యువతకు ప్రత్యేక సమస్యలు

మహిళా యువతకు శిక్షణ అందించడం మాత్రమే సరిపోదు. శిక్షణ అనంతరం ఉద్యోగానికి వెళ్లేందుకు సురక్షిత రవాణా, కార్యాలయ భద్రత, పిల్లల సంరక్షణ వంటి సదుపాయాలు కూడా అవసరం. కుటుంబ బాధ్యతల కారణంగా అనేక మంది మహిళలు శిక్షణ పొందినప్పటికీ ఉద్యోగాల్లో చేరలేకపోతున్నారు. మహిళల ఉపాధిని పెంచేందుకు శిక్షణతో పాటు సామాజిక, మౌలిక వసతులను కూడా కల్పించాల్సిన అవసరం ఉంది.

### ఉపాధితోనే నిధుల ఫలితాలను కొలవాలి

శిక్షణా సంస్థలకు నిధులు విడుదల చేసే విధానంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంతమందికి శిక్షణ ఇచ్చారనే దానికంటే.. ఎంతమందికి ఉద్యోగాలు లభించాయి, ఎంతకాలం కొనసాగారు అనే అంశాలకు ప్రాధా న్యం ఇవ్వాలి. పరిశ్రమల్లోనే దీర్ఘకాలిక శిక్షణ, పని అనుభవం కల్పించే విధానాన్ని బలోపేతం చేయాలి. జిల్లా స్థాయిలో పరిశ్రమల అవసరాలను గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలి.

### యువశక్తిని సద్వినియోగం చేస్తేనే..

భారత్‌కు లభించిన యువ జనాభా దేశ ఆర్థిక ప్రగతికి గొప్ప అవకాశమే. అయితే ఆ యువశక్తికి సరైన విద్య, నైపుణ్యం, ఉపాధి అందినప్పుడే దాని పూర్తి ప్రయోజనం లభిస్తుంది. శిక్షణ పేరుతో ధ్రువపత్రాలు అందించడం కాకుండా.. యువతను స్థిరమైన ఉపాధి వైపు నడిపించడమే ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యంగా మారాలి. యువత చేతుల్లో నైపుణ్యం.. వారి జీవితాల్లో ఉపాధి.. దేశ ఆర్థిక వ్యవస్థలో వారి భాగస్వామ్యం పెరిగినప్పుడే యువ జనాభా బలం నిజమైన అభివృద్ధి శక్తిగా మారుతుంది.

## యువత ఉజ్వల భవిష్యత్తు కోసం భారీ పరిశ్రమలను రప్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది: మంత్రి గొట్టిపాటి



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఒంగోలులో ఈరోజు నిర్వహించిన కానిస్టేబుల్స్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకుని విధులకు సన్నద్ధమవుతున్న నూతన కానిస్టేబుళ్లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ... రాష్ట్ర యువత ఉజ్వల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని

02

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?



- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు

02

## తగ్గిన టీడీపీ విరాళాలు.. అధికారంలోకి వచ్చాక ఆసక్తికర పరిణామం!



- 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీడీపీకి రూ.58.25 కోట్ల విరాళాలు
- గత రెండేళ్లతో పోలిస్తే గణనీయంగా తగ్గిన విరాళాల మొత్తం
- ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి అత్యధికంగా రూ.45 కోట్ల విరాళం
- విరాళాలను కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగిస్తామని వెల్లడి
- మహానాడు వేదికగా మరో రూ.25 కోట్లకు పైగా నిధుల సేకరణ

02

## భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం.. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- భారీ వర్షాలు, వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం పంపిణీకి ఆదేశం
- ప్రకాశం బ్యారేజీకి ఎగువ, దిగువన కొత్త బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదనలు
- తాజా వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాల్లోకి 21 టీఎంసీల అదనపు నీరు
- రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గుదల



గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, వేటకు

02

## గుసగుస..!




## ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలంటూ ప్రచారం..

### ప్రెస్ మీట్, గ్రూప్ ఫొటోతో చెక్ పెట్టిన ఈసీ

- ఈసీలో విభేదాల వార్తలను ఖండించిన పూర్తిస్థాయి కమిషన్
- నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనని స్పష్టం చేసిన ముగ్గురు కమిషనర్లు
- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి
- పనితీరును మెరుగుపర్చేందుకు అంతర్గత విధానాల్లో కీలక మార్పులు
- ఈసీఐనెట్ పోర్టల్‌పై సమీక్షకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు




భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలను కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలకు తెరదించుతూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి శనివారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న గ్రూప్ ఫోటోతో పాటు ఒక సుదీర్ఘమైన ప్రెస్ నోట్‌ను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=), ఓటర్ల నమోదు ప్రక్రియ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలపై ఇందులో సమగ్రంగా వివరణ ఇచ్చారు.

02

## పరవాడ ఫార్మా కాలుష్యంపై పవన్ కల్యాణ్ సీరియస్..

# 95 కంపెనీలకు నోటీసులు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఫార్మాసిటీపై పీసీబీ చర్యలు
- సోషల్ మీడియా ఫిర్యాదు ఆధారంగా కాలుష్యంపై తనిఖీలు
- పరవాడలోని 95 ఫార్మా పరిశ్రమలకు షోకాజ్ నోటీసులు జారీ
- వ్యర్థాల నిర్వహణపై పరిశ్రమలకు కీలక దిద్దుబాటు చర్యల ఆదేశం



సోషల్ మీడియాలో వచ్చిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాలతో అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని 95 పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్

02


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్నక్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## యువత ఉజ్వల భవిష్యత్తు కోసం భారీ పరిశ్రమలను రప్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది: మంత్రి గొట్టిపాటి

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు రాష్ట్రానికి భారీ పరిశ్రమలను, పెట్టుబడులను రప్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పటిష్ఠం చేసే చర్యల్లో భాగంగానే సుమారు 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని... స్వయంగా ముఖ్యమంత్రే అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారని గుర్తుచేశారు. దీనితో పాటు మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, విద్యుత్ శాఖలోనూ 600లకు పైగా ఏఈ (ూజు) పోస్టుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అర్హులైన అభ్యర్థులకు త్వరలోనే నియామక పత్రాలు అందజేస్తామన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టుగా నేరాల సరళి మారుతున్నందున, పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు తమ వృత్తి నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. శిక్షణ సమయంలోనూ యువతకు ఆర్థిక భరోసా ఉండాలనే ఉద్దేశంతోనే కానిస్టేబుళ్ల స్టైపెండ్‌ను గతంలో ఉన్న రూ.4,500 నుంచి ఏకంగా రూ.12,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## తగ్గిన టీడీపీ విరాళాలు.. అధికారంలోకి వచ్చాక ఆసక్తికర పరిణామం!

మొదటిపేజీ తరువాయి

ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీకి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను విరాళాలు అందాయి. ఈ ఏడాది పార్టీకి మొత్తం రూ.58.25 కోట్ల నిధులు సమకూరినట్లు టీడీపీ ప్రధాన కార్యదర్శి పి. అశోక్‌బాబు కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో వెల్లడించారు. అయితే, గత రెండేళ్లతో పోలిస్తే విరాళాల మొత్తం తగ్గడం గమనార్హం.

**ప్రధాన దాతలు వీరే..** టీడీపీకి అందిన మొత్తం విరాళాల్లో సింహభాగం ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచే వచ్చింది. ఈ ట్రస్ట్ ఆరు వేర్వేరు విడతల్లో మొత్తం రూ.45 కోట్లు విరాళంగా అందించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ కేంద్రంగా పనిచేస్తున్న వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 కోట్లు ఇవ్వగా, ఎంపీ సానా సతీశ్‌బాబు రూ.1.16 కోట్లు విరాళమిచ్చారు. వీరితో పాటు హైదరాబాద్ బండ్లగూడ జాగీర్‌కు చెందిన సీఎన్ఎపీఎస్ ఇంటెలిక్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలుకు చెందిన శ్రీరాయలసీమ హైస్ట్రెంత్ హైపో లిమిటెడ్ సంస్థలు చెరో కోటి రూపాయలు విరాళంగా అందజేశాయి.

**తగ్గుతున్న విరాళాల సరళి..** గత గణాంకాలతో పోలిస్తే టీడీపీకి అందుతున్న విరాళాలు తగ్గుముఖం పట్టాయి. 2023-24లో పార్టీకి రూ.100 కోట్లు రాగా, 2024-25లో రూ.83 కోట్లు వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025-26) అది రూ.58.25 కోట్లకు తగ్గింది. 2023-24తో పోలిస్తే దాదాపు సగానికి సగం, 2024-25తో పోలిస్తే రూ.25 కోట్ల మేర విరాళాలు తగ్గాయి. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విరాళాలు తగ్గడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కాగా, ఈ ఏడాది నిర్వహించిన మహానాడు వేదికగా రెండు రోజుల్లో పార్టీకి రూ.25.61 కోట్ల విరాళాలు అందాయి. ఇందులో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు రూ.5 కోట్లు అందించారు.

**కార్యకర్తల సంక్షేమం కోసమే..** పార్టీకి విరాళాల రూపంలో వచ్చే నిధులను పూర్తిగా కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగిస్తున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి పిల్లల చదువుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య, ఉపాధి అవకాశాలకు చేయూత అందిస్తున్నారు.

## పరవాడ ఫార్మా కాలుష్యంపై పవన్ కల్యాణ్ సీరియస్.. 95 కంపెనీలకు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. శుద్ధి చేయని వ్యర్థాలను వర్షపు నీటి కాలువల్లోకి విడుదల చేస్తూ కాలుష్యానికి కారణమవుతున్నారన్న ఆరోపణలపై ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకి వెళితే, పరవాడ ఫార్మాసిటీ సమీపంలోని డ్రెయిన్లలో నల్లటి రంగులో, దుర్వాసనతో కూడిన నీరు ప్రవహిస్తున్నట్లు శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ అయింది. ఈ వీడియో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో, వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన పీసీబీ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పీసీబీ అధికారులు, వీడియోలో కనిపించిన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. నమూనాలను సేకరించి పరిశీలించగా, శుద్ధి చేయని వ్యర్థ జలాలు వర్షపు నీటి కాలువల్లోకి చేరుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనికి బాధ్యులుగా ఫార్మాసిటీలోని మొత్తం 95 కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా, కాలుష్య నివారణకు పలు కఠినమైన దిద్దుబాటు చర్యలను కూడా పీసీబీ తప్పనిసరి చేసింది. పరిశ్రమల ప్రాంగణంలోనే వర్షపు నీటిని నిల్వ చేయాలని, కలుషిత నీటిని బయటకు వదలరాదని స్పష్టం చేసింది. వ్యర్థాల నిర్వహణను డిజిటలైజ్ చేయాలని, తేదీ, సమయంతో సహా రికార్డ్ చేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ఫుటేజీని ఆరు నెలల పాటు భద్రపరచాలని సూచించింది. ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థతో కూడిన స్క్రబ్బర్లను వాడాలని, పర్యావరణ అనుమతుల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశాల్లో పేర్కొంది. నిర్ణీత సమయంలో సంతృప్తికరమైన సమాధానం ఇవ్వని, అక్రమంగా వ్యర్థాలను విడుదల చేస్తున్నట్లు తేలిన పరిశ్రమలపై పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పీసీబీ హెచ్చరించింది. తీసుకున్న చర్యలపై ఒక సమగ్ర నివేదికను ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

## ‘పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు’.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

- పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు

అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాన్ని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాన్ని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాన్ని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతున్నారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉన్నవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామ్నాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

## ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది: సీఎం చంద్రబాబు

- ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలంటూ ప్రచారం
- ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి క్లారిటీ ఇచ్చిన ఈసీ
- తమ మధ్య విభేదాలు లేవంటూ సంయుక్త ప్రకటన విడుదల
- సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు
- రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను గౌరవించాలని పిలుపు
- గెలుపోటములను హుందాగా స్వీకరించడమే నాయకత్వ లక్షణమని ఉద్ఘాటన



భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ప్రెస్ మీట్ ద్వారా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు. స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

**సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు**

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

**వివాదానికి నేపథ్యం ఇదే..**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

## హిందువులంటే జగన్‌కు గిట్టదు.. అందుకే ఆ విధంగా ప్రచారం: సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి

- ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ విగ్రహం ఘటనపై దీపక్ రెడ్డి ఆగ్రహం
- హిందువులంటే జగన్‌కు పడదనేందుకే ఈ ఘటనే నిదర్శనమని వ్యాఖ్యలు
- శుభసూచకమైన పసుపు రంగు అంటే వైసీపీకి గిట్టదని విమర్శ
- గతంలో 300 ఆలయాలపై దాడులు జరిగాయన్న దీపక్ రెడ్డి
- వైసీపీ తీరు మార్చుకోకపోతే మనుగడ కష్టమని హెచ్చరిక



వైసీపీ అధినేత జగన్ కు హిందువులన్నా, హిందూ సంప్రదాయాలన్నా గిట్టదని, అందుకే ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ విగ్రహంపై పసుపు రంగు పడిందంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఉమామహేశ్వరపురంలో వైఎస్సార్ విగ్రహంపై పసుపు పడిందనే నెపంతో, ఒక టీడీపీ నాయకుడిని బెదిరించి, బలవంతంగా విగ్రహాన్ని నీటితో కడిగించి, దాన్ని వీడియో తీసి వైసీపీ నేతలు రాక్షసానందం పొందారని ఆయన మండిపడ్డారు. “హిందువులు శుభకార్యాలకు ప్రతీకగా భావించే పసుపు రంగు అంటే వైసీపీ నాయకులకు ఎందుకంత కోపం? విగ్రహంపై పసుపు పడితే, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి గానీ, దారికాచి ఒక వ్యక్తిని బెదిరించి ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణం. ఇది కేవలం ఒక టీడీపీ నాయకుడిపై జరిగిన దాడి కాదు, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడిగా పరిగణించాలి” అని దీపక్ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతల ఇలాంటి దౌర్జన్యపూరిత ప్రవర్తనను చూసే 2024 ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఘోరంగా ఓడించారని, అయినా వారిలో మార్పు రాలేదని విమర్శించారు. భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగిస్తే పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు.

**వైసీపీ హయాంలో ఆలయాలపై దాడులు..** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే అనేక సంఘటనలు జరిగాయని దీపక్ రెడ్డి గుర్తుచేశారు. “శ్రీశైలం నుంచి రామతీర్థం వరకు దాదాపు 300 దేవాలయాలపై దాడులు జరిగాయి. అంతర్వేది రథం దగ్ధం నుంచి రామతీర్థంలో రాముడి విగ్రహ శిరస్సు ఖండన వరకు ఎన్నో దుశ్చర్యలకు పాల్పడ్డారు. అయినా బాధ్యులైన ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. అప్పటి మంత్రి కొడాలి నాని సైతం విగ్రహాల ధ్వంసంపై బాధ్యతారహితంగా మాట్లాడారు” అని దుయ్యబట్టారు. తిరుమల పవిత్రతను సైతం మంటగలిపారని దీపక్ రెడ్డి ఆరోపించారు. బస్సు టికెట్ల వెనుక అన్యమత ప్రచార వాక్యాలు, టీటీడీ వెబ్‌సైట్‌లో అశ్లీల చిత్రాలు, అధిక ధరలతో భక్తులను దేవుడికి దూరం చేసే కుట్ర చేశారని విమర్శించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని జగన్ చిన్నదిగా అభివర్ణించడం, వైవీ సుబ్బారెడ్డి భార్య ఆధ్వర్యంలో ‘జగన్మోహక రక్షక’ అంటూ అన్యమత ప్రార్థనలు చేయించడం వంటి ఘటనలు హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని అన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు.

## మతసామరస్యానికి ప్రతీక.. గణపతి ఊరేగింపులో ‘భర్ దో ఝోలీ’

- చార్మినార్ వద్ద గణేశ్ శోభాయాత్రలో ఖవ్వాలి సందడి
- ‘భర్ దో ఝోలీ మేరీ యా మొహమ్మద్’ పాటతో భక్తుల నృత్యాలు
- హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీకగా నెటిజన్ల ప్రశంసలు
- 2022లోనూ మక్కా మసీదు వద్ద ఇదే తరహా ఘటన
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో



హైదరాబాద్ నగరం తన విశిష్టమైన మత సామరస్య సంస్కృతిని మరోసారి చాటిచెప్పింది. శుక్రవారం రాత్రి చార్మినార్ పరిసరాల్లో జరిగిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో ఒక అపూర్వ దృశ్యం ఆవిష్కృతమైంది. సాధారణంగా డీజే హోరుతో సాగే గణేశ్ ఊరేగింపులకు భిన్నంగా, ఇక్కడ అద్నాన్ సమీ ఆలపించిన ప్రసిద్ధ ఖవ్వాలి ‘భర్ దో ఝోలీ మేరీ యా మొహమ్మద్’ ప్రతిధ్వనించింది. 2015లో విడుదలైన ‘బజరంగీ భాయిజాన్’ చిత్రంలోని ఈ సూఫీ గీతానికి భక్తులు ఉత్సాహంగా నృత్యం చేస్తూ శోభాయాత్రలో ముందుకు కదిలారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హైదరాబాద్‌కే ప్రత్యేకమైన ‘గంగా-జమున తహజీబ్’కు ఇది నిలువెత్తు నిదర్శనమంటూ నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భిన్న మతాల వారు పరస్పరం గౌరవించుకునే నగర విశిష్ట సంస్కృతిని ఈ ఘటన ప్రతిబింబించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదేం మొదటిసారి కాదు. 2022లో సైతం పాతబస్తీలోని మక్కా మసీదు సమీపంలో జరిగిన గణేశ్ విగ్రహ ఊరేగింపులో ఇదే ఖవ్వాలీని ప్లే చేయగా, స్థానికులు ఎంతో ఆనందంగా ఆస్వాదించారు. తాజా ఘటనతో భాగ్యనగరం మరోసారి తన సోదరభావానికి, సాంస్కృతిక సమైక్యతకు మారుపేరుగా నిలిచింది.

## ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలంటూ ప్రచారం..

### ప్రెస్ మీట్, గ్రూప్ ఫొటోతో చెక్ పెట్టిన ఈసీ

మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారని సెప్టెంబర్ 23న ఓ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఆ తర్వాత ఈ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ప్రత్యేక సవరణ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం-6లో, దరఖాస్తుదారులు తమ తల్లిదండ్రుల పేర్ల ద్వారా గత సవరణతో తమ సంబంధాన్ని ధ్రువీకరించాలనే నిబంధనపై వస్తున్న విమర్శలపైనా కమిషన్ స్పందించింది. ఈ డిక్లరేషన్‌ను కూడా సుప్రీంకోర్టు సమర్థించిందని తెలిపింది. అయితే, ఈ నిబంధన కేవలం ప్రత్యేక సవరణ ప్రక్రియకు మాత్రమే వర్తిస్తుందని, మిగతా సమయాల్లో ఎలక్టర్ల నమోదు నిబంధనలు, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారాలనే వాడతామని స్పష్టం చేసింది. గోవాలో 97 మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోవడంపై కూడా ఈసీ వివరణ ఇచ్చింది. ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన ఫారాలను సేకరించాలని గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) సంబంధిత బూత్ లెవల్ అధికారులను ఆదేశించారని పేర్కొంది. ఇప్పటికే ఆ 97 మందిలో 81 మంది తమ పేర్లను చేర్చాలని కోరుతూ ఫారం-6 సమర్పించారని వెల్లడించింది. ఇక, ఎలక్టోరల్ రోల్ డేటాబేస్‌కు యాక్సెస్ విషయంలో ఈసీఐనెట్ (జుజ×చీజు) పోర్టల్‌పై తలెత్తిన ఆందోళనలపైనా కమిషన్ స్పందించింది. క్షేత్రస్థాయి అధికారులకు వారి చట్టబద్ధమైన అధికారాలకు అనుగుణంగానే ‘రోల్-బేస్డ్ యాక్సెస్’ ఇస్తామని స్పష్టం చేసింది. ఈ పోర్టల్ పనితీరును సమీక్షించేందుకు ఓ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో ఐఐటీ లేదా ట్రిపుల్ ఐటీకి చెందిన స్వతంత్ర నిపుణుడు కూడా ఉంటారని ప్రకటించింది. క్యాబినెట్ సెక్రటరీకి పంపిన లేఖ ఈసీ విధానపరమైన అంశాలకు సంబంధించింది కాదని, డిప్యుటేషన్‌పై ఉన్న ఓ అధికారి పని పునఃపంపిణీకి మాత్రమే సంబంధించిందని కమిషన్ స్పష్టం చేసింది. అంతర్గత పనివిధానాలను మరింత బలోపేతం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ ప్రకటించింది. ఇకపై కమిషన్ సమావేశాల అజెండాలను సభ్యులకు ముందుగానే సర్క్యులేట్ చేయాలని, సమావేశం అనంతరం మినిట్స్ జారీ చేయాలని నిర్ణయించింది. కమిషనర్లు అధికారులకు జారీ చేసే ఆదేశాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఢిల్లీ, మహారాష్ట్రల్లో ప్రత్యేక సవరణ గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది. తమ ప్రధాన నిర్ణయాలన్నీ సమష్టిగా, ఏకగ్రీవంగానే తీసుకున్నామని కమిషన్ పునరుద్ఘాటించింది.

## భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం.. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందించాలని ఆదేశించారు. అదే సమయంలో కృష్ణా నదిపై రెండు కొత్త బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. శనివారం జరిగిన ఈ సమీక్షలో అధికారులు రాష్ట్రంలోని తాజా పరిస్థితిని సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలో నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయని, పలుచోట్ల నివాస ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయని తెలిపారు. సహాయక చర్యలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి, ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. ఐదు రోజులుగా సముద్రంలోకి వెళ్లలేని మత్స్యకారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని, తక్షణమే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

**కృష్ణాపై కొత్త బ్యారేజీలు.. నీటి భద్రతపై దృష్టి**

ఈ సందర్భంగా స్థానికంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పెరుగుతోందని అధికారులు తెలపగా, ఆ నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే మార్గాలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్య ఒకటి, ప్రకాశం బ్యారేజీకి దిగువన మరొకటి చొప్పున రెండు కొత్త బ్యారేజీల నిర్మాణం అవసరమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు.

అలాగే, హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించే పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులకు సూచించారు.

**నిండిన జలాశయాలు.. తగ్గిన వర్షపాతం లోటు**

తాజా వర్షాల వల్ల రాష్ట్రంలోని 29 ప్రధాన రిజర్వాయర్లలోకి భారీగా నీరు వచ్చి చేరినట్లు ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. సెప్టెంబర్ 23 నాటికి 101 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, కేవలం మూడు రోజుల్లో 21 టీఎంసీలు పెరిగి 122 టీఎంసీలకు చేరిందని తెలిపారు. ఒక్క ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల్లోనే సుమారు 5 టీఎంసీల నీరు అదనంగా చేరిందని వివరించారు. ఈ వర్షాల వల్ల రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు తెలిపారు.

గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రవాహం 1.20 లక్షల క్యూసెక్కుల నుంచి 3.50 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. వంశధారపై గొట్టా బ్యారేజీకి, నాగావళిపై నారాయణపురం ఆనకట్టకు కూడా ఇన్‌ఫ్లో రికార్డు స్థాయిలో పెరిగింది. పెరిగిన ప్రవాహాలను సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లతో పాటు చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని సీఎం ఆదేశించారు. వరద తగ్గుముఖం పట్టినా, ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద పవిత్రత కాపాడాలి..

## - భక్తులకు మెరుగైన సేవలందించాలి



క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్) విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని అన్నదాన విభాగంలో అన్నప్రసాద పవిత్రతను కాపాడుతూ భక్తులకు మెరుగైన సేవలందించాలని దేవదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం అన్నదాన విభాగాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అన్నప్రసాదం తయారీ, పంపిణీ విధానం, శుచి--శుభ్రత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అన్నప్రసాదం నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. అన్నదానానికి వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని, రద్దీ సమయంలోనూ ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్నదాన విభాగంలో పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యమివ్వాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా సేవలను మరింత మెరుగుపరచాలని కమిషనర్ కే రామచంద్ర మోహన్ సూచించారు. ఈ పర్యటనలో ఈ ఒ శీనా నాయక్, ఏఈఓ లు ఇతర దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# కృష్ణావర్సిటీకి విశ్వయోగం..

- కృష్ణావర్సిటీకి మహర్దశ
- 102.85 ఎకరాల భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు..
- రుద్రవరం పరిధిలో ప్రభుత్వ భూమి బదలాయింపు
- భవనాలు, పరిశోధన కేంద్రాలు, విద్యార్థుల వసతులకు అవకాశం
- మూడేళ్లలో నిర్దేశిత ప్రయోజనాలకు వినియోగం






క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)కృష్ణా యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన భూమి సమకూరింది. మచిలీపట్నం సౌత్ మండలం రుద్రవరం గ్రామ పరిధిలోని 102.85 ఎకరాల ప్రభుత్వ భూమిని యూనివర్సిటీకి బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భవిష్యత్‌లో వర్సిటీ భవనాలు, పరిశోధన కేంద్రాలు, విద్యార్థుల వసతులు, ఇతర మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు అవకాశం ఏర్పడింది. యూనివర్సిటీకి ప్రస్తుతం ఉన్న వసతులకు అదనంగా భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు మరింత భూమి అవసరమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూమిని కేటాయించడంతో విస్తరణకు మార్గం సుగమమైంది. కేటాయించిన స్థలాన్ని వర్సిటీ అవసరాలకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చేయనున్నారు.

**పరిశోధన కేంద్రాలకు అవకాశం**

కొత్తగా కేటాయించిన భూమిలో కృష్ణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరిశోధన కేంద్రాలు, విద్యా భవనాలు నిర్మించేందుకు అవకాశం ఉంది. పరిశోధకులకు అవసరమైన వసతులు, విద్యార్థుల కోసం అదనపు సదుపాయాలు, అధ్యాపకులకు అనువైన విద్యా వాతావరణం కల్పించేందుకు స్థలాన్ని వినియోగించవచ్చు. దీంతో వర్సిటీలో విద్యతోపాటు పరిశోధన కార్యకలాపాలను విస్తరించేందుకు అవకాశం ఉంటుంది. వర్సిటీ విస్తరణకు భూమి అందుబాటులోకి రావడంతో రానున్న సంవత్సరాల్లో కొత్త మౌలిక వసతుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించవచ్చు. తరగతి గదులు, పరిపాలనా భవనాలు, పరిశోధన కేంద్రాలు, విద్యార్థుల సదుపాయాలు తదితర అవసరాలను దశలవారీగా తీర్చేందుకు వీలు కలుగుతుంది.

**మూడేళ్లలో వినియోగం లోకి**

ప్రభుత్వం కేటాయించిన భూమిని మూడు సంవత్సరాల్లో నిర్దేశిత ప్రయోజనాల కోసం వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో కేటాయించిన స్థలాన్ని ఏయే అవసరాలకు వినియోగించాలి.. ఏ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న దానిపై వర్సిటీ యంత్రాంగం కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది. భూమి వినియోగంతో కృష్ణా యూనివర్సిటీ మౌలిక వసతులు మరింత విస్తరించే అవకాశం ఏర్పడింది.

**విద్యా పరిశోధన కేంద్రంగా**

ప్రభుత్వం కేటాయించిన భూమితో యూనివర్సిటీలో విద్య పరిశోధన కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తాం. యూనివర్సిటీ అభివృద్ధికి సానుకూలంగా స్పందించి భూమి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఉన్నత విద్యకు, విశ్వవిద్యాలయాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనం. కృష్ణా యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిది. భూమి కేటాయింపు ప్రక్రియలో సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు. అందరి సహకారంతో కృష్ణా యూనివర్సిటీని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం. ప్రభుత్వం కేటాయించిన భూమిని నిర్దేశిత ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకుని కృష్ణా యూనివర్సిటీని నాణ్యమైన ఉన్నత విద్య, పరిశోధన, ఆధునిక మౌలిక వసతులకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యయం. యూనివర్సిటీని విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, పరిశోధకులకు మెరుగైన వసతులు, అధ్యాపకులకు అనువైన విద్యా వాతావరణం కలిగిన ప్రముఖ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పనిచేస్తాం

# 40వ అన్నదాన కార్యక్రమం విజయవంతం-500 మందికి అన్నప్రసాదం






పామూరు, సెప్టెంబర్ 25, క్రైం కౌంటర్ (ఏడుకొండలు) రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, యువ సముద్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 40వ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నప్రసాదం అందించారు.కార్యక్రమంలో కూలీలు, స్థానిక ప్రజలు, ఆసుపత్రికి వచ్చిన వారు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, సమాజంలో సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిర్వాహకుల సేవా తత్వాన్ని వారు అభినందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజల సహకారం మరియు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతోమందికి ఆహారం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న మల్లికార్జున రెడ్డి సేవా దృక్పథాన్ని పలువురు కొనియాడారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# నాదెండ్ల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కె.అమల కుమారి బాధ్యతలు.



క్రైమ్ కౌంటర్ :నాదెండ్ల- నాదెండ్ల మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పారిశుధ్యం, తాగునీరు,విద్య,ఆరోగ్యం వంటి మౌలిక అంశాలతో పాటు ప్రకృతి వ్యవసాయం, పోషకాహారంపై అవగాహన, న్యూట్రి గార్డెన్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి, అధికారులు,సిబ్బంది సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ నాదెండ్ల మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అమల కుమారి పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో అలోకం సుధాకర్ బాబు



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో బిజెపి ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు పల్నాడు జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఆలోకం సుధాకర్ బాబు.రెండు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) సంఘటనా మంత్రి మధుకర్ జీని  శనివారం కలిసిన ఆలోకం.పల్నాడు జిల్లా పరిషత్ చైర్మన్  రేసులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు ముందు వరుసలో నిలిచారు.బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావుతో కలిసి ఆలోకం సుధాకర్ బాబు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల సంఘటనా మంత్రి ఎన్. మధుకర్ జీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మధుకర్ జీకి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువా కప్పి సత్కరించి, పల్నాడు జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు సుధాకర్ బాబు . ఆలోకం సుధాకర్ బాబు మాట్లాడుతూ, "పార్టీ ఆదేశిస్తే జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు నేను అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. తనకు అవకాశం కల్పిస్తే జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ కోసం శ్రమిస్తున్న నిబద్ధత గల కార్యకర్తలకు అన్ని విధాలా న్యాయం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా, జిల్లాలోని ఏడుగురు శాసనసభ్యులు మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు  లావు శ్రీకృష్ణదేవరాయలు  అందరూ కూడా తనకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు.జిల్లాను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనకు ఈ అవకాశం ఇవ్వాలని ఆలోకం కోరారు.

# చిన్నారిని దీవించిన అర్తిమళ్ళ రమేష్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు గ్రామానికి చెందిన కిరాణా వర్తకులు అనుముల శెట్టి భార్గవ్ కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ ముఖ్యఅతిథిగా శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారికి తన ఆశీర్వాదాలు దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మలాటు రఫీ, మెడికల్ షాప్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు లాటరీ

**గుంటూరు జిల్లాలో 49.. పల్నాడులో 24 దుకాణాలు**

**సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1 వరకు దరఖాస్తులు..**

**అక్టోబరు 5న లాటరీ**



క్రైమ్ బ్యూరో క్రైమ్ కౌంటర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం షాపుల లాటరీ విధానంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొత్తం 73 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను గుంటూరు పల్నాడు జిల్లాల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసులు తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఇందులో గుంటూరు జిల్లాలో 49, పల్నాడు జిల్లాలో 24 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈ నెల 24వ తేదీ నుంచి అక్టోబరు 1వ తేదీ రాత్రి 12 గంటల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గుంటూరు జిల్లాలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16 దుకాణాలు, గుంటూరు రూరల్ మండలంలో 2, పెదకాకాని 2, మేడికొండూరు 3, ఫిరంగిపురం 3, వట్టిచెరుకూరు 2, చేబ్రోలు 1, మంగళగిరి--తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5, తాడికొండ 1, తెనాలి మున్సిపాలిటీలో 3, తెనాలి రూరల్ మండలంలో 1, దుగ్గిరాల 2, కొల్లిపర 2, పొన్నూరు మున్సిపాలిటీలో 2, పొన్నూరు మండలంలో 2, కాకుమాను 1, పెదనందిపాడు మండలంలో 1 దుకాణం కేటాయించారు. దుకాణాలను బట్టి లైసెన్సు ఫీజు రూ. 60.50 లక్షల నుంచి రూ. 93.50 లక్షల వరకు ఉంది. పల్నాడు జిల్లాలో నరసరావుపేట రూరల్ మండలంలో 3, నకరికల్లు 1, చిలకలూరిపేట మున్సిపాలిటీలో 3, చిలకలూరిపేట రూరల్ మండలంలో 2, నాదెండ్ల 2, సత్తెనపల్లి మున్సిపాలిటీలో 3, సత్తెనపల్లి రూరల్ మండలంలో 2, ముప్పాళ్ల 2, మాచర్ల రూరల్ మండలంలో 1, వెల్దుర్తి 1, నూజెండ్ల 1, రొంపిచర్ల 2, పెదకూరపాడు 1 మద్యం దుకాణాలను నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

ఒక్కో దరఖాస్తుకు రూ. 3 లక్షల ఫీజు చెల్లించాలి. ప్రతి దుకాణానికి కనీసం 10 దరఖాస్తులు వచ్చిన తర్వాతే లాటరీ తీయనున్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1వ తేదీ రాత్రి 12 గంటల వరకు కొనసాగనుండగా, అక్టోబరు 5న కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించనున్నారు. ఎంపికైన లైసెన్సుదారులు లాటరీలో ఎంపికైన దుకాణాలకు సంబంధించిన నిబంధనల ప్రకారం రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను నాలుగు వాయిదాల్లో, పర్మిట్ రూమ్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను మూడు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది.

దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను https://oc.hpfsproject.com వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. ఎవరైనా దరఖాస్తు ప్రక్రియకు ఆటంకం కలిగించడం, గుంపులుగా ఏర్పడి విపక్షంగా వ్యవహరించడం, సిండికేట్‌లు ఏర్పాటు చేయడం లేదా దరఖాస్తులను రాకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పల్నాడు జిల్లాల ఎక్స్ఛేంజ్ అధికారులు వి అరుణకుమారి, మణికంఠ పాల్గొన్నారు

# అమ్మవారి లడ్డూ.. భక్తుల చేతికి ఈజీగా!

- దుర్గ గుడిలో ఏటీఎం మిషన్‌తో ప్రసాద విక్రయాలు
- రాష్ట్రంలో తొలిసారి వినూత్న ప్రయోగం
- నాలుగు రోజుల్లో వెయ్యికిపైగా బాక్సుల విక్రయం

క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కనకదుర్గమ్మవారి పవిత్ర లడ్డూ ప్రసాదం భక్తుల చేతికి మరింత సులభంగా చేరుతోంది. లడ్డూ ప్రసాదం కొనుగోలుకు భక్తులు ఇక ప్రత్యేక కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఏటీఎం మిషన్ ద్వారా కొనుగోలు చేసే సౌకర్యాన్ని దేవస్థానం అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా సాంకేతిక విధానాన్ని వినియోగిస్తూ భక్తులకు సులభంగా ప్రసాదం అందించే కార్యక్రమాన్ని దేవస్థానం అధికారులు చేపట్టారు. దేవదాయశాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్ ఇటీవల లడ్డూ ఏటీఎం మిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. కనకదుర్గనగర్‌లోని అర్జున వీధి మొదట్లో ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం వద్ద ఈ మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రసాద విక్రయాలను మరింత సులభతరం చేశారు.



**నాలుగు రోజుల్లో వెయ్యికి పైగా**

కనకదుర్గమ్మవారి లడ్డూ ప్రసాదానికి భక్తుల్లో ప్రత్యేక ఆదరణ ఉంది. ఒక్కో బాక్సులో ఆరు లడ్డూలు ఉండగా.. దాని ధర రూ. 100గా నిర్ణయించారు. ఏటీఎం మిషన్ ద్వారా విక్రయాలు ప్రారంభించిన తర్వాత భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గడిచిన నాలుగు రోజుల్లోనే వెయ్యికిపైగా లడ్డూ బాక్సులు విక్రయమైనట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే సమయంలో ఈ సౌకర్యం మరింత ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

# దసరాకు ముందే ఘాట్‌రోడ్డుకు పటిష్ట భద్రత

- ఎన్ఐఆర్ఎం నివేదికతో శాశ్వత రక్షణ చర్యలు
- రాక్ బోల్టింగ్, షాట్‌క్రీటింగ్, రాక్‌ఫాల్ నెట్టింగ్‌తో పటిష్టత
- వర్షపు నీరు కొండలోకి ఇంకకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ
- దసరా నాటికి ఘాట్‌రోడ్డు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు



క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్) దసరా ఉత్సవాలకు ముందే ఘాట్ రోడ్ లోని కొండ చరియాలు విరిగి పడకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ తెలిపారు. భారీ వర్షాలతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడిన నేపథ్యంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

దేవస్థాన అధికారులు, ఇంజినీరింగ్ నిపుణులతో కలిసి ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్.. కొండ వాలు, రక్షణ గోడలు, రాళ్లు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించారు. బెంగళూరుకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం) గతంలో నిర్వహించిన అధ్యయనం, సమర్పించిన సాంకేతిక నివేదిక ఆధారంగా చేపట్టాల్సిన పనులపై ఘటనా స్థలంలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**కొండకు శాస్త్రీయ రక్షణ**

వర్షపు నీటి ఊటల కారణంగా పట్టు కోల్పోయిన వదులైన రాళ్లను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడంతో పాటు కొండ వాలును పటిష్టం చేసేందుకు రాక్ బోల్టింగ్, షాట్‌క్రీటింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. కొండపై నుంచి రాళ్లు ఘాట్‌రోడ్డుపైకి జారకుండా ఏర్పాటు చేసిన హైటెన్సైల్ రాక్‌ఫాల్ నెట్టింగ్‌ను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త రక్షణ వలలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షపు నీరు కొండలోకి ఇంకి రాళ్లపై ఒత్తిడి పెరగకుండా కొండపై నుంచి వచ్చే నీటిని ప్రత్యేక డ్రైనేజీ చానళ్ల ద్వారా సురక్షితంగా దిగువకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఎన్ఐఆర్ఎం నిపుణుల సాంకేతిక సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

**దసరాకు ముందే పూర్తి**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో ఇంద్రకీలాద్రికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నందున ఘాట్‌రోడ్డు భద్రతపై ఎలాంటి రాజీ ఉండకూడదని కమిషనర్ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అవసరమైన అన్ని సాంకేతిక, ఇంజినీరింగ్ చర్యలను సమన్వయంతో పూర్తి చేసి దసరా నాటికి ఘాట్‌రోడ్డును పూర్తిగా సురక్షితంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఎన్ఐఆర్ఎం శాస్త్రవేత్త శ్రీ జైన్, దేవాదాయ శాఖ సాంకేతిక సలహాదారు సుబ్బారావు, చీఫ్ ఇంజినీర్ శేఖర్, ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# కూటమి శ్రేణులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి కోమ్మలపాటి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమన్వయంతో సిద్ధం కావాలి అనికృష్ణ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కృష్ణ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కృష్ణ జిల్లా ఇంచార్జ్ వాసంశెట్టి సుభాష్ , కృష్ణ జిల్లా శాసనసభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ జిల్లా అధ్యక్షులు, జనసేన--బీజేపీ నియోజకవర్గాల ఇంచార్జులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని మరింత అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు. బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రత్యేక ప్రతిభావంతులకు అండగా 'లీగల్ ఎయిడ్ క్లినిక్

## కలెక్టరేట్ ఆవరణలో న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

## బాధితులు సద్వినియోగం చేసుకోవాలి: జడ్జి డా. శివరామ్ ప్రసాద్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట సెప్టెంబర్ 26 శారీరక, మానసిక, వైకల్యాలున్న ప్రత్యేక ప్రతిభావంతులకు చట్టపరమైన రక్షణ, ఉచిత న్యాయ సేవలు అందించడమే లక్ష్యంగా సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సంక్షేమ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ (న్యాయ సహాయ కేంద్రం) ఏర్పాటైంది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు,

స్కీమ్-2024 నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి భవ్య కోవిలతో కలిసి శనివారం ప్రారంభించారు.

**హక్కుల రక్షణకు మార్గదర్శి: జిల్లా జడ్జి డాక్టర్ శివరామ్ ప్రసాద్**

ఈ సందర్భంగా న్యాయమూర్తి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న దివ్యాంగులు, మానసిక వైకల్యాలున్న వారికి అండగా నిలిచేందుకు ఈ క్లినిక్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బాధితులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాలు, సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు చట్టపరమైన హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు.

**సమస్యల పరిష్కారానికి సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్**

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. సమీకృత కలెక్టరేట్ భవనంలోనే దివ్యాంగుల కోసం ప్రత్యేక న్యాయ సహాయ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్నా బాధితులు సంకోచించకుండా ఈ క్లినిక్‌ను సంప్రదించి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కేంద్రం ద్వారా లభించే సేవలపై దివ్యాంగులు, సాధారణ




ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. హాసన్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్యానెల్ న్యాయవాది దావుల చిన్న వీరప్రసాద్,పారా అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు. లీగల్ వాలంటీర్ జయ, న్యాయ, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి సూర్యాపేట వారిచే జారీ చేయనైనది

# భూమి ఏదైనా.. లేఅవుట్ మాత్రం రెడీ!

## చీరాలలో 'కింగ్‌మేకర్' కథ.. పోరంబోకు, రోడ్ మార్జిన్ స్థలాలపైనా ఆరోపణలు



**చీరాల, సెప్టెంబర్ 26 (క్రైమ్ కౌంటర్):** చీరాల పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు వెలుస్తున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. చదును చేసి, రహదారులు ఏర్పాటు చేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్లాట్ల విక్రయాలకు సిద్ధం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మురికిగుంటలు, వ్యర్థాలతో నిండిన స్థలాలను సైతం అభివృద్ధి చేసినట్లు చూపిస్తూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

అనుమతులు ఉన్నాయా?లేఅవుట్ ఏర్పాటు చేసే ముందు భూమి యాజమాన్య హక్కులు, లింక్ డాక్యుమెంట్లు, భూమి స్వరూపం, హద్దులు, లేఅవుట్ అనుమతులు, రహదారులు, మౌలిక వసతులకు సంబంధించిన నిబంధనలు పరిశీలించాల్సి ఉంటుంది. అయితే కొన్ని చోట్ల ఈ అంశాలపై పూర్తిస్థాయి పరిశీలన లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లేఅవుట్ అందంగా కనిపించడం చూసి పత్రాలను పూర్తిగా పరిశీలించకుండానే కొనుగోలు చేస్తున్న వారు కూడా ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పోరంబోకు.. రోడ్ మార్జిన్ స్థలాలపైనా ఆరోపణలు

చీరాల పరిసర ప్రాంతాల్లోని కొన్ని లేఅవుట్లలో ప్రభుత్వ పోరంబోకు భూములు, రహదారి మార్జిన్ స్థలాలు లేదా వాటికి సంబంధించిన భూములు కలిసిపోయాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా స్థలాల హద్దులు, రెవెన్యూ రికార్డులు, భూమి స్వరూపం, లేఅవుట్ అనుమతులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ భూములు లేదా రహదారి మార్జిన్ స్థలాలు ప్రైవేటు లేఅవుట్లలో కలిసినట్లు తేలితే వాటిని గుర్తించి రికార్డులతో సరిపోల్చి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు

లేఅవుట్లు ఏర్పాటవుతున్న సమయంలోనే భూమి హద్దులు, అనుమతులు, పత్రాలను పరిశీలించే అవకాశం ఉన్నప్పటికీ కొన్ని వ్యవహారాలు అధికారుల దృష్టికి ఎందుకు రావడం లేదన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ అనధికారికంగా లేఅవుట్లు ఏర్పాటైనట్లు నిర్ధారణ అయితే వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారన్నది కూడా వెల్లడించాల్సిన అవసరం ఉంది.'కింగ్‌మేకర్' చుట్టూ ప్రచారంచీరాల ప్రాంత రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో ఓ ప్రభావవంతమైన వ్యక్తి పేరు 'కింగ్‌మేకర్'గా ప్రచారంలో ఉందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. పత్రాలు లేదా అనుమతుల విషయంలో సమస్యలు ఉన్న స్థలాలను పరిచయాల ద్వారా చక్కదిద్దగలడన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ఈ ప్రచారంలో వాస్తవమెంత? సంబంధిత అధికారులతో ఆయనకు ఎలాంటి సంబంధాలు ఉన్నాయి? నిబంధనలకు విరుద్ధమైన లేఅవుట్లకు ఎక్కడైనా అనుమతులు లభించాయా? అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

కొనుగోలుదారులు అప్రమత్తంప్లాట్ కొనుగోలు చేసే ముందు కేవలం రోడ్లు, విద్యుత్ స్తంభాలు, గేట్లు, పచ్చదనం వంటి వాటిని చూసి నిర్ణయం తీసుకోకుండా భూమి హక్కు పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, లేఅవుట్ అనుమతులు, భూమి హద్దులు, భూమి స్వరూపం తదితర అంశాలను న్యాయ నిపుణుల ద్వారా పరిశీలించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.భూమి ఏదైనా.. లేఅవుట్ మాత్రం రెడీ అన్నట్టుగా సాగుతున్న వ్యవహారాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పోరంబోకు, రోడ్ మార్జిన్ స్థలాలు నిజంగానే ప్రైవేటు లేఅవుట్లలో కలిశాయా? అనుమతులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటయ్యాయా? అన్న ప్రశ్నలకు అధికారుల పరిశీలనతోనే స్పష్టత రానుంది.



# సిఎం పర్యటనను సక్సెస్ చేయండిమాజీమంత్రి దేవినేని, ఎమ్మెల్యే ఇంటూరి




ఉదయగిరి నియోజకవర్గంలో సోమవారం జరిగేపల్లె పండుగ 3.0 ప్రారంభం కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం నుంచి పదివేల మందికి పైగా తరలివెళ్లి జయప్రదం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేనిఉ మామహేశ్వరరావు పిలుపునిచ్చారు.

సీఎం సభను విజయవంతం చేసేందుకు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పరిశీలకుడిగా నియమితులైన దేవినేని ఉమామహేశ్వరరావు సమావేశానికి ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలనువేసి నివాళులర్పించారు.దేవినేని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పల్లె పండుగ – 1,2 ద్వారా గ్రామాల్లో వందల కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు జరిగాయన్నారు. మూడోవిడత కార్యక్రమాన్ని, ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో సీఎం చంద్రబాబు 29వ తేదీన లాంఛనంగా ప్రారంభిస్తారని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పాల్గొంటారని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడమే గాక, దానిని పూర్తి చేసి, జాతికి అంకితం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు అని ఆయన కొనియాడారు. దానిద్వారా మార్కాపురం, ప్రకాశం జిల్లాలు సస్యశ్యామలం కాబోతున్నాయని చెప్పారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కొన్నివేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పోలవరం సహా రాష్ట్రంలో ఇంకా అనేక ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దేవినేని వెల్లడించారు. అంత కష్టపడి పూర్తిచేసిన వెలిగొండ ప్రాజెక్టును ప్రతి ఒక్కరూ చూసి రావాలని ఆయన సూచించారు. గొట్టిపాటి కొండప నాయుడు కాలువ పనులను పూర్తిచేసి, కందుకూరు ప్రాంతంలో రాళ్లపాడు రిజర్వాయరుకు సోమశిల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని అన్నారు.

కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారు. కోర్టులో కేసులు వేయించారనీ పేర్కొన్నారు. వందల కోట్ల నిధులు ఆగిపోవడానికి వైసిపి నేతలుకారణం కాదా ? ఏ మొహం పెట్టుకొని మళ్ళీ జనాల్లోకి వెళతారు ? స్థానిక సంస్థలు ఎన్నికల్లో వాళ్లకు బుద్ధి చెప్పాలి. చిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. 2019–24 మధ్య గొడ్డలిపార్టీ చేసిన విధ్వంసం ఎవరైనా మరిచిపోతారా ? జనం చీకొట్టినా వాళ్లు మారలేదు. డీఎస్సీపై వందల పిటిషన్లు వేస్తే కోర్టు కొట్టేసింది. టీచర్లపై దాడులు చేస్తున్నారు. ఇదేం సంస్కృతి ? స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. 20 సంవత్సరాల తర్వాత ఇక్కడ జెండా ఎగరేసిన సత్తా ఆయనది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచుకుంటారన్న నమ్మకం కనిపిస్తోంది. మళ్లీ విజయోత్సవ సభకు తప్పకుండా వస్తా. అని నేతలు, కార్యకర్తల్లో ఆయన ఉత్తేజం నింపారు. ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి మండలం నుంచి భారీ సంఖ్యలో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు తరలిరావాలి. ప్రతి నాయకుడు జన సమీకరణ చేయాలి. సభకు బయలుదేరి వెళ్లి, తిరిగి వచ్చేంతవరకు బాధ్యత తీసుకోవాలి. పట్టణంతోపాటు ఐదు మండలాల నుంచి పదివేల మందికి పైగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని ప్రజలందరూ చూస్తున్నారు. కందుకూరు రూపురేఖలు మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సహకారం ఎంతో ఉంది. రాబోయే రోజుల్లో కందుకూరు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి కాబోతోంది. మంచి మనసుతో వందల కోట్ల నిధులు ఇస్తున్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు లాంటి సీనియర్ల సలహాలు తీసుకుంటూ ముందుకు వెళుతున్నాను. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలి. ప్రభుత్వ పెద్దలందరూ పాల్గొనే సభను జయప్రదం చేయాలని కోరుతున్నాను అని అన్నారు.

నియోజకవర్గ పరిశీలకురాలు ఎం. శ్రావణి రెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. చంద్రబాబు లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నారు. యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి. మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. సీఎం కార్యక్రమాన్ని అందరూ తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, మండలాల పరిశీలకులు పోకూరి రవీంద్రబాబు, చదలవాడ చంద్రశేఖర్, తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ ఇంకా పలువురు నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎడ్లపాడు దొంగతనం కేసు ఛేదన.. నలుగురు అరెస్ట్

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –ఎడ్లపాడు దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి భారీగా బంగారు,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 175/2026 కేసులో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నిందితులు ఇంట్లోకి ప్రవేశించి బంగారు,వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తం 362 గ్రాముల బంగారు ఆభరణాలు,5.9 కిలోల వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం పల్నాడు పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు.రికవరీలో భాగంగా కేసుకు సంబంధించి 94 గ్రాముల బంగారం, నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మరో కేసుకు సంబంధించి 48 గ్రాముల బంగారం గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన చోరీ సొత్తు రికవరీపై దర్యాప్తు కొనసాగుతోంది.కేసులో నిందితులను సెప్టెంబర్ 26న సాయంత్రం సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో ఎడ్లపాడు పోలీసులతో పాటు పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.నరసరావుపేట డి ఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో చాక చాక్యంగా నిందితులను గుర్తించి అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించి రివార్డు అందించారు.

# కూటమి శ్రేణులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి కొమ్మలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమన్వయంతో సిద్ధం కావాలి అనికృష్ణ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కృష్ణ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో కృష్ణ జిల్లా ఇంచార్జ్ వాసంశెట్టి సుభాష్ , కృష్ణ జిల్లా శాసనసభ్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ జిల్లా అధ్యక్షులు, జనసేన––బీజేపీ నియోజకవర్గాల ఇంచార్జులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీనివాసులను సన్మానించిన ఎంపీడీవో రమణ



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** క్రోసూరు మండల ప్రత్యేక అధికారిగా జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు చేపట్టిన శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు కోసూరు మండల ఎంపీడీవో రాధా రమణ. క్రోసూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి పదవీకాలం సెప్టెంబర్ 23 తో ముగియడంతో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాసులను క్రోసూరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు శనివారం ప్రత్యేక అధికారిక బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధా రమణ, వైద్యాధికారి అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్, వార్డెన్ రత్తయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం






**ఏపీ,విజయవాడ, సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం, అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా విజయవాడ లోని మేరీస్టెల్లా కళాశాలలో జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్ఓ డా. ఎ. శ్రవణ్ బాబు, డీఈఓ ఎల్. చంద్రకళ, ప్రొఫెసర్ డా. కె. శాంతిశ్రీ పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార బాలికలకు పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ గర్భిణీలు సమీప అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో సేవలు అందించాలని డీఎంహెచ్ఓ సూచించారు. కౌమార బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని డీఈఓ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సన్మానాలు నిర్వహించారు.

# కొండపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద బోల్తాపడిన లారీ..

### తప్పిన ప్రమాదంతో ఊపిరిపీల్చుకున్న స్థానికులు




**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి,సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇందిరమ్మ కాలనీలో రోడ్డు పక్కన లారీ బోల్తా పడింది. నివాసాలకు సమీపంలోనే ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ఓ ఇంటి గోడ పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. అదృష్టవశాత్తూ ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులు తెలియాల్సి ఉంది.

# కంచికచర్ల మిక్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఘర్షణ

### అమ్మాయి విషయంలో సీనియర్లు, జూనియర్ల మధ్య వివాదం.. పోలీసులకు సమాచారం



**ఎన్టీఆర్ జిల్లా,కంచికచర్ల,సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కంచికచర్లలోని మిక్ ఇంజనీరింగ్ కాలేజీలో సీనియర్లు, జూనియర్ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అమ్మాయి విషయంలో తలెత్తిన వివాదం కారణంగా కాలేజీ ప్రాంగణంలోనే ఇరువర్గాల విద్యార్థులు పరస్పరం దాడులకు పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం సంబంధిత విద్యార్థులను పిలిపించి మందలించింది. అనంతరం కాలేజీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.

## తెలుగు తల్లి పార్క్‌లో వేగంగా సాగుతున్న తెలుగు తల్లి విగ్రహ నిర్మాణ పనులు- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా కావలి పట్టణం ముసునూరులోని తెలుగు తల్లి పార్క్ రూపురేఖలు మారిపోతున్నాయి! పార్క్ ప్రాంగణంలో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 30 అడుగుల భారీ తెలుగు తల్లి విగ్రహం అనుబంధ అభివృద్ధి పనులను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి నిర్మాణ పురోగతి, సాంకేతిక అంశాలపై పలు సూచనలను చేశారు.

# చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతులు లేవు




**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లా 'స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు' కార్యక్రమానికి సంబంధించి సచివాలయ ఉద్యోగులు చేపట్టనున్న 'చలో విజయవాడ' కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు మంజూరు కాలేదని మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ పంకజ్ కుమార్ మీనా, ఐపీఎస్ తెలిపారు.అనుమతులు లేకుండా నిర్వహించే కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొనవద్దని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, చట్టపరమైన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ పంకజ్ కుమార్ మీనా విజ్ఞప్తి చేశారు.....

# ఎన్టీఆర్ జిల్లాలో మెగా జాబ్ మేళా

### మూడు నియోజకవర్గాలలో 28వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరగనున్న జాబ్ మేళా

### 10 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు.. 10వ తరగతి నుంచి పీజీ వరకు అర్హత

### -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.లక్ష్మీశ ఐఏఎస్



**ఏపీ,విజయవాడ,సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నందిగామ, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ప్రతి మేళాకు సుమారు 10 ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో 18--35 ఏళ్ల వారు అర్హులు. నెలకు రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.రిజిస్ట్రేషన్ తప్పనిసరి: అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో రెజ్యూమ్/బయోడేటా, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్, పాన్ కార్డు కాపీ, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలి. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఇబ్రహీంపట్నం- కొండపల్లిలో కలుషిత తాగునీరు.. ప్రజల ఆవేదన

### మంచి నీటి కోసం ఎదురుచూపులు.. పాలకుల తీరుపై విమర్శలు..

**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,సెప్టెంబర్ 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి పట్టణంలో తాగునీటి సరఫరాపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణంలో దాదాపు లక్ష మంది జనాభా, 63 వేలకుపైగా ఓటర్లు ఉన్నప్పటికీ రక్షిత తాగునీరు అందడం లేదని స్థానికులు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో బురదతో కూడిన నీరు సరఫరా అవుతోందని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.కృష్ణా నదిలో పట్టిసీమ జలాలు కలిసిన నాటి నుంచి నీటి నాణ్యతపై సమస్యలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇబ్రహీంపట్నంలోని ఫిల్టర్ బెడ్ పనితీరుపై కూడా ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కొత్త పైపులైన్ల నిర్మాణం జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు నాణ్యమైన రక్షిత నీరు అందించడంపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.కలుషిత నీటితో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే నీటి నాణ్యతను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు స్పందించి కొండపల్లి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరుతున్నారు.

# కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి** కంచర్ల మల్లికార్జున రావు,జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే కుంట – రామాయపట్నం రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్.పి.రాజాబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి .కోన శశిధర్ శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఇందులో పాల్గొన్నారు. అన్ని రాష్ట్రాల
ప్రధాన కార్యదర్శులతో కేంద్ర ప్రభుత్వం వచ్చే సోమవారం సమావేశం నిర్వహించనున్నది. ఈ దృష్ట్యా జిల్లాలకు అవసరమైన కీలక రహదారుల ప్రతిపాదనలు, అమలు చేస్తున్న వినూత్న ఆలోచనలపై శశిధర్ ఆరా తీశారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని కుంట నుంచి ప్రకాశం జిల్లాలోని దొనకొండ ఇండస్ట్రియల్ ఏరియా, చీమకుర్తి గ్రానైట్ ప్రాంతం మీదగా రామాయపట్నం వరకు రహదారి అవసరం ఉందన్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఇప్పటికే కుంట నుంచి ఉన్న 765 జాతీయ రహదారితో కలవడం ద్వారా హైదరాబాదుకు అనుసంధానం మరింత పెరుగుతుందన్నారు. ఫలితంగా వాణిజ్య కార్యకలాపాలు పెరిగి జిల్లా ఆర్థిక ప్రగతికి మరింత ఊతం లభిస్తుందన్నారు. కీలకమైన ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను
రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించామని, త్వరగా
అందుబాటులోకి వచ్చేలా చూడాలని ఆయన కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ తీరును ఆయన వివరించారు.ఈసమావేశంలో డిటిసి సుశీల, రోడ్డు-భవనాల శాఖ ఎస్.ఈ. రవి నాయక్, సీపీఓ సుధాకర్ రెడ్డి, భూసేకరణ విభాగ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు ఎంపీడీవో సాయిలీలా మరియు పెదకూరపాడు మండల స్పెషల్ అధికారి సుభాని ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో స్వర్ణ గ్రామ దర్శిని కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిలీల మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఆరోగ్యకరమైన సమాజం దిశగా ఆరోగ్య దర్శిని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రతతో పాటు మంచి ఆరోగ్యం ప్రజలకు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కరించేందుకు కృషి.. పయ్యావుల శ్రీనివాసమూర్తి (పామూరు మండల స్పెషల్ ఆఫీసర్)



**పామూరు, సెప్టెంబర్ 26, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** పామూరు మండల స్పెషల్ ఆఫీసర్ గా మార్కాపురం డి ఏ హెచ్ ఓ పయ్యావుల శ్రీనివాసమూర్తి శనివారం ఎంపీడీవో కార్యాలయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, తదితర అంశాలపై దృష్టి సాధిస్తారని తెలిపారు.

# విద్యార్థినిలకు నులి పురుగులు మాత్రలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలోఆధ్వర్యంలో హై స్కూల్ లో ఎన్ డి డి ప్రోగ్రాం గురించి విద్యార్థిని లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కే . ద్వారకా రాణి నులిపురుగులు నివారణ ఏ విధంగా చేయాలో విద్యార్థినిలకు ఆమె తెలియ జేశారు. హ్యాండ్ వాష్ క్లీన్ వాటర్ బెస్ట్ ఫుడ్ గురించి విద్యార్థులకు తెలియ జేసి విద్యార్థినిలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఏఎంసీ డైరెక్టర్ జయశ్రీకు పరామర్శఎమ్మెల్యే కావ్య కావలి కంచర్ల



**మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** మండలం లోని గౌరవరం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు సురే శ్రీనివాసరెడ్డి సతీమణి, కావలి ఏఎంసీ డైరెక్టర్ జయశ్రీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె నెల్లూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయ తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్యం, అందిస్తున్న వైద్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జయశ్రీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ మరియు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

# 20 లక్షలు సూర్య ఘర్ లు లక్ష్యము! మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,అన్ని వర్గాల డిమాండుకు అనుగుణంగా విద్యుత్ సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు విద్యుత్ శాఖ మంత్రి.గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఒంగోలు నగరంలో రూ.3.40 కోట్లతో నిర్మించిన ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఎస్.ఈ. కార్యాలయాన్ని ఎంపీ .మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు బి.ఎన్. విజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, నాణ్యమైన సరఫరా కోసం ట్రాన్స్మిషన్ వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఒంగోలులోని సర్కిల్ కార్యాలయాన్ని ఏడాదిన్నరలో నిర్మించామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 132/220/400 కేవీ సబ్ స్టేషన్లను నిర్మిస్తోందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రూ. 6 వేల కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5 సబ్ స్టేషనులను నిర్మిస్తున్నామని, నాలుగైదు నెలల్లోనే వీటిని ప్రారంభిస్తామన్నారు. రైతులకు సత్వరమే ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నామన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగం అమాంతం పెరిగిందని, అయినా ఉత్పత్తి,

సరఫరాలో ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. జెన్కో వ్యవస్థను బలోపేతం చేసి నిరంతరాయ విద్యుత్ అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటే తక్కువ ధరకు బహిరంగ మార్కెట్ లో కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్ ను అందుకునేందుకు పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకుంటున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్ ద్వారా పీక్ అవర్స్ లో విద్యుత్ డిమాండ్ ను అందుకోగలుగుతున్నామని, పీఎం సూర్యఘర్ త్వరగా పూర్తి చేసినట్లయితే కొంతమేర విద్యుత్ డిమాండ్ తగ్గుతుందని వివరించారు. సూర్యఘర్ పథకం కింద రాష్ట్రంలో 20 లక్షల కనెక్షన్ల లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఐదు లక్షల కనెక్షన్లు ఇచ్చినట్లు చెప్పారు. ఒంగోలులో స్మార్ట్ సిటీకి అవరోధం లేకుండా విద్యుత్ లైన్లు మార్చేలా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సమయం మాదిరిగానే విద్యుత్ ఎంతో విలువైనదన్నారు. వృధా చేయకుండా వాడుకోవాలని ప్రజలకు సూచించారు దామచర్ల ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన ప్రజలకు మెరుగైన విద్యుత్ లభిస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు లో ఇప్పటికే ఒక సబ్ స్టేషన్ ప్రారంభించామని, కొత్తపట్నం సబ్ స్టేషన్ ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. స్మార్ట్ సిటీ పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్లను మార్చేందుకు ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలను పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రాజగోపాల్ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాచర్ల:వార్డుల్లో సమస్యలపై ఎమ్మెల్యే జూలకంటి ఆరా



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య పల్నాడు జిల్లా,మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని 6,7,9,10 వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించారు.స్థానికులతో మాట్లాడి వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ పనులు,తాగునీటి సరఫరా తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ వేణుబాబు,నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రునాయక్ తో చర్చించారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిత్తూరు జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

## --- 100% స్ట్రైక్ రేట్ కోసం సమష్టి కృషి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, చిత్తూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి , జనసేన శాసనసభ్యులు ధర్మరాజు తో కలిసి చిత్తూరు జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ, కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ చిత్తూరు జిల్లా కూటమి నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో 100% స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యంగా, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు., చిత్తూరు మేయర్ పదవిని కూటమి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకునేలా ప్రతి కూటమి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని స్పష్టం చేశారు.చిత్తూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయాన్ని సాధించేందుకు గాను.. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతోన్న సంక్షేమం, అభివృద్ధిని వివరించికూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలనీ దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణలే యువత విజయానికి నాంది

## విద్యార్థులు స్టార్టప్ వ్యవస్థాపకులుగా ఎదగాలి: డా. కె. విజయ శ్రీనివాస్




క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, : వర్క్‌షాప్‌లను కేవలం సర్టిఫికెట్ల కోసం కాకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆర్జించి వినూత్న ఆవిష్కరణలకు రూపం ఇచ్చే వేదికగా వినియోగించుకోవాలని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో విక్షా టెక్ సొల్యూషన్స్ సహకారంతో నిర్వహించిన "ఆర్డునో అండ్ ఐఓటీ అప్లికేషన్స్" అంశంపై ఆరు రోజుల సాంకేతిక వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆలోచనను ఆవిష్కరణగా, ఆవిష్కరణను పేటెంట్‌గా, పేటెంట్‌ను స్టార్టప్‌గా, స్టార్టప్‌ను విజయవంతమైన వ్యాపారంగా మలచగలిగితేనే నిజమైన ఇంజినీర్‌గా గుర్తింపు పొందుతారు" అన్నారు. కళాశాలలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ద్వారా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, ఉద్యోగాలను సృష్టించే యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్ జోషిత ఆర్డునో ప్రోగ్రామింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), సెన్సర్ల వినియోగం, ఎంబెడెడ్ సిస్టమ్స్, రియల్‌టైమ్ ఇండస్ట్రియల్ అప్లికేషన్లు, ఉత్పత్తుల రూపకల్పన వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. మినీ ప్రాజెక్టుల రూపకల్పన ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలు, సృజనాత్మక ఆలోచనలనుపెంపొందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, పరిశ్రమలతో అనుసంధానమైన ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు ఉపాధి, పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దుతాయని తెలిపారు.అనంతరం వర్క్‌షాప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్, డా. రవి కుమార్ మరియు రిసోర్స్ పర్సన్ జోషిత సంయుక్తంగా పాల్గొని సర్టిఫికెట్లను ప్రదానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డా. జి. సురేష్, కార్యక్రమ సమన్వయకర్త మస్తాన్‌వలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మాచర్ల:సొంత గూటికి చేరుకున్న మాజీ వైసీపీ కౌన్సిలర్



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య పల్నాడు జిల్లా,మాచర్ల పురపాలక సంఘ వైసీపీ మాజీ కౌన్సిలర్ షేక్ దస్తగిరి శనివారం టిడిపిని వీడి తిరిగి వైసిపిలో చేరారు.పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు,మాచర్ల మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా వేసి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో షేక్ దస్తగిరి టిడిపిలో చేరిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలు సహించేది లేదు -డిఎస్పి.ఎం. హనుమంతరావు.

## పెద్ద చెరువు ప్రాంతంలో భారీ కార్డన్ సెర్చ్

## 90 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు.. 52 బైకులు, ఆటో స్వాధీనం.



క్రైమ్ కౌంటర్: నరసరావుపేట: పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు ప్రాంతంలో శనివారం పోలీసులు భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 90 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్న ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఇంటింటా, వీధుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, వాహనాల రాకపోకలను పరిశీలించారు. ముఖ్యంగా వాహనాల రిజిస్ట్రేషన్, సంబంధిత పత్రాలను తనిఖీ చేశారు.తనిఖీల సమయంలో సరైన ధ్రువపత్రాలు అందుబాటులో లేని వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను పరిశీలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్డన్ సెర్చ్‌లో ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు డిఎస్పి తెలిపారు.పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# తక్కువ ఖర్చుతో పోషకాహారం:ఐసీడీఎస్ సూపర్వైజర్



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని ఐసీడీఎస్ మాచర్ల రూరల్ సూపర్వైజర్ అన్నపూర్ణ తెలిపారు.శనివారం జమ్మలమడక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె కట్టుదిట్టం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.పాల్గొన్నారు.పోషకాహార పదార్థాలు వాటి విలువలను వివరించారు.ఈ కార్యక్రమంలో కట్టుదిట్టం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,అంగనవాడి,ఆరోగ్య కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని అర్జీలు స్వీకరించిన ఎరిక్షన్ బాబు...




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి తమ సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి అక్కడికక్కడే అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ప్రజల సమస్య పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎరిక్షన్ బాబు , తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

## పామూరు మండల స్పెషల్ ఆఫీసర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన.. పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, సెప్టెంబర్ 26, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)పామూరు మండల స్పెషల్ ఆఫీసర్ గా మార్కాపురం డి ఏ హెచ్ ఓ పయ్యావుల శ్రీనివాసమూర్తి శనివారం ఎంపీడీవో కార్యాలయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పామూరు మండలం మాజీ టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ గౌస్ బాషా, షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

## పోషణతోనే బంగారు భవిష్యత్తు పాట.. కోటపాటి జనార్ధన్ రావు (టిడిపి సీనియర్ నాయకులు)



పామూరు, సెప్టెంబర్ 26, క్రైం (కౌంటర్ ఏడుకొండలు)పోషణ తోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కు బాట అని టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి జనార్ధన్ రావు అన్నారు.పామూరు మండలం బొట్లగూడూరు. అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్ధనరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో,బిజెపి నాయకులు ఉమ్మడిశెట్టి శ్రీను , విజయ కుమార్ చారి , స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు నాయబ్ రసూల్ , పామూరు క్లస్టర్ అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జావా ప్రోగ్రామింగ్‌లో ప్రావీణ్యమే సాఫ్ట్‌వేర్ కెరీర్‌కు బలమైన పునాది

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో జావా ఓ ఓ పి మల్టీథ్రెడింగ్‌పై సాంకేతిక వర్క్‌షాప్

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,, సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలంటే ప్రోగ్రామింగ్‌పై బలమైన పునాది, నిరంతర సాధన, ప్రాయోగిక నైపుణ్యాలు అత్యవసరమని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ అన్నారు.ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "మాస్టరింగ్ జావా ఓ ఓ పి �contains మల్టీథ్రెడింగ్" అంశంపై ఒకరోజు సాంకేతిక వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంత పరిజ్ఞానాన్ని ప్రాజెక్టుల రూపంలో ఆచరణలో పెట్టాలని, సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు ఆవిష్కరణల దిశగా కూడా ముందుకు సాగవచ్చని తెలిపారు.వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్ ధనలక్ష్మి జావా ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ మల్టీథ్రెడింగ్, థ్రెడ్ లైఫ్ సైకిల్, సింక్రొనైజేషన్, ఇంటర్-థ్రెడ్ కమ్యూనికేషన్, రియల్‌టైమ్ ప్రోగ్రామింగ్ అంశాలపై సమగ్రంగా వివరించారు. హ్యాండ్స్-ఆన్ సెషన్ల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష ప్రోగ్రామింగ్ అనుభవాన్ని



కల్పించి, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కోడింగ్ నైపుణ్యాలను పెంపొందించారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. కె. మోహనరావు మాట్లాడుతూ, ఇటువంటి సాంకేతిక వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలను, విశ్లేషణాత్మక ఆలోచనను ప్రోగ్రామింగ్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త ఎన్. మాధవరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరు మండలంలో పీఎండీఎస్ విత్తనాల పెంపకంపై ప్రత్యేక అవగాహన - ఎండిన భూములకు జీవం, పశువులకు పచ్చమేత..!



పెద్దవడుగూరు, సెప్టెంబర్ 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలంలోని మిడుతూరు గ్రామంలో సుధాకర్ అనే రైతుకు చెందిన పొలంలో శనివారం 5 ఎకరాల విస్తీర్ణంలో పీఎండీఎస్ విత్తనాలను పెల్లెటైజేషన్ చేసి విత్తన సోయింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిపిఎం ఆదేశాలు మరియు ఎస్పీఎం నవీన్ సూచనల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం, మొత్తం 30 ఎకరాల కంపాక్ట్ బ్లాక్ లక్ష్యంగా సాగుతుండగా, ఇప్పటివరకు 34 ఎకరాలలో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం విశేషం.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రైతులు పంటలు నష్టపోవడంతో పాటు పశువులకు తగిన మేత దొరకని దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులందరూ తమ భూముల్లో ఈ పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విత్తనాలను వేసుకోవడం ద్వారా భూసారం గణనీయంగా పెరుగుతుందని, అదే సమయంలో పశువులకు అత్యుత్తమ పచ్చమేత కూడా అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఈ విత్తన ప్రక్రియ కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులకు ఎంతో లాభదాయకమని వారు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఏవోతో పాటు వెటర్నరీ డాక్టర్ రమేష్, వెటర్నరీ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు...

## అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి - సీపీఎం డిమాండ్..!

పెద్దవడుగూరు, సెప్టెంబర్ 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు మరియు వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జీపు జాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దవడుగూరు మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ జాతా క్రిష్టిపాడు, బూర్నాకుంట, ముప్పాల, గుత్తి, లక్ష్మంపల్లి, అవులంపల్లి, వీరాపురం, కొత్తపల్లి తదితర గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు బాలరంగయ్య, రామిరెడ్డి, మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ.. జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎండిపోయిన పొలాలను అధికారులు తక్షణమే పరిశీలించి ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి, అనంతపురం జిల్లా అభివృద్ధికి రూ. 20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతన్నలకు ఎకరాకు రూ. 50,000 ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వాలని, సాగు చేయని మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు రూ. 30,000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రబీ సాగు కోసం పప్పుశెనగతో పాటు ఇతర విత్తనాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని, పండ్ల తోటల రైతులను ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు వలసలు నివారించేలా ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారీ కూలి రూ. 600 చెల్లించాలని,



కరువు భృతి కింద ప్రతి నెలా రూ. 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ నష్టపరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 28వ తేదీన అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను, జీపు జాతాను రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, పెద్దపప్పూరు మండల కార్యదర్శి కుల్లాయప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజారాంరెడ్డి, మండల అధ్యక్షుడు మద్దిలేటి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణ, నారాయణ, రంగస్వామి, ఆదినారాయణ, సత్యనారాయణ, గోపాల్, శివకృష్ణ, సీపీఎం నాయకులు గొడ్డలి రాయుడు, దిమ్మగుడి, చాకలి శంకర, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై భద్రతపై పెద్ద బస్టాండ్ సెంటర్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించిన సిఐ ఎం రాజేష్ కుమార్ ...





క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా..... ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలనీ,ప్రయాణ సమయంలో వేగ పరిమితులు పాటించి, ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు....మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరంతో పాటు ప్రాణాంతకమన్నారు...డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ల వాడకాన్ని పూర్తిగా నివారించాలని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు...కార్యక్రమంలో ఏఎస్ఐ టీవీ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.....

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In